శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## విఎస్‌యూలో బ్రెయిన్ ట్యూమర్ డే




**వెంకటాచలం జూన్ 8 ప్రభాతవార్త** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఎన్,ఎస్ఎస్,మరియు మెడికవర్ హాస్పిటిల్ సంయక్తంగా ప్రపంచ బ్రెయిన్ డే 2023 ఘనంగా నిర్వహించారు. రిజిస్ట్రార్ రామచంద్రరెడ్డి మాట్లడుతూ ప్రతి ఏడాది జూన్ 8న జరుపుకోవడం అనవయితన్నారు. బ్రెయిన్ ట్యూమర్ డే వ్యాది లక్షణాలు నివారణ చర్యలు గురించి వివరించారు. న్యూరోలజిస్ట్ వైష్టవి, బ్రెయిన ట్యూమర్ లక్షణాలు రకాలు నిర్ధారణ పద్దతులు గురించి మరియు ట్రిట్మెంట్ అనే అంశాలు మీద అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి డా,,విహెచ్ విజయ అధ్యక్షత వహించగా ఉదయ శంకర్ అల్లం వందన సమర్పణ చేశారు. సునీత,చెంచురెడ్డి, సురేష్ కుమార్,తదితరులు పాల్గోన్నారు.

## 3,500ఎకరాల్లో బిందుసేద్యం



**చేజర్ల,జూన్8ప్రభాతవార్త:** జిల్లాలో ఈ ఏడాది 3,500 ఎకరాల్లో బిందుసేద్యం ఏర్పాటు చేయనున్నట్లు ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఆయన చేజర్ల మండలంలోని నూతక్కివారి కండ్రిక, గాలిపాళెంలో అమర్చిన బిందుసేద్యం పరికరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రిప్ పరికరాల ద్వారా ఉద్యానవన పంటలను సాగుచేసుకోవాలన్నారు. ఈవిధంగా చేయడం వలన నీటి వృథాను అరికట్టవచ్చుని , నీటిని నేరుగా మొక్కల పాదుల్లోకి నింపవచ్చున్నారు. తద్వారా సమయం , నీరు ఆదా అవుతాయన్నారు . ఉద్యానవన పంటల రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. ఇవి కావాల్సిన రైతులు వారి సమీపంలోని రైతు భరోసాకేంద్రాల్లో సంప్రదించి బిందు, తుంపర్ల సేద్యానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. డ్రిప్ అవసరమైన రైతులకు 90శాతం సబ్సిడి , స్ప్రింక్లర్లు కావాల్సిన రైతులకు 40నుండి50శాతం వరకు సబ్సిడీ ఇస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎఒ వైష్ణవి, మెటాఫిం ప్రతినిధులు , రైతులు పాల్గొన్నారు.

## జీవనోపాధులు మరింత పెంపొందించుకోవాలి



**కోవూరు, జూన్ 8 ప్రభాతవార్త :** పొదుపు గ్రూపు సభ్యులు బ్యాంకుల ద్వారా తీసుకుని రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని తమ జీవనోపాధులను మరింత పెంపొందించుకోవాలని ట్రైనీ కలెక్టర్ ఏ. మహేష్ తెలిపారు. మండలంలో డీఆర్‌డీఏ ద్వారా అమలవుతున్న పలు పథకాలను గురించి గురువారం ఆయన స్వయంగా లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని, వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం చేసుకుంటున్న పొదుపు మహిళలకు రుణాలు ఏ విధంగా ఇస్తున్నారో ప్రశ్నించారు. సమాజంలో వస్తున్న నూతన పథకాలపై మహిళలు మరింత అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏరియా కోఆర్డినేటర్ లలిత , ఏపీఎం వెంకటస్వామి, బీవోఏలు ఉన్నారు.

## జగనన్న భవనాన్ని ప్రారంభించిన రూప్‌కుమార్ యాదవ్



**నెల్లూరు సిటీ,జూన్8,ప్రభాతవార్త** సీఎం జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు నిరంతరం కృషి చేస్తామని నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తెలిపారు. నెల్లూరు జెమ్స్ గార్డెన్‌లో జగనన్న భవన్‌ను ప్రారంభించారు. కార్యక్రమానికి నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పండితుల వేదమంత్రోశ్చరణలతో రూప్‌కుమార్ యాదవ్‌ను ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్లను సమావేశంలో రూప్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలి జగనన్నభవన్‌ను నెల్లూరు లో ప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ పారదర్శకంగా అందించడంతో పాటు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన ఆదునేందుకు జగనన్న భవన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మూలపేట మూలస్థానేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్, గోగుల నాగరాజు, దార్ల వెంకటేశ్వరరెడ్డి, కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్, గోగుల నాగరాజు, దార్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తమ స్వలాభం కోసం పార్టీని వీడుతూ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదు




**ఆత్మకూరు, జూన్8ప్రభాతవార్త:** ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆత్మకూరు మండలాధ్యక్షులు, వైసిపి నాయకులు కేతా వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ళు అధికారం అనుభవించి తమ స్వలాభం కోసం పార్టీని వీడుతూ ప్రభుత్వంపై , పార్టీపై మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విమర్శించడం తగదన్నారు. ఈమాటలు ఆయన స్థాయిని దిగజార్చేలా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి తాను అధికారం చేపట్టినప్పట ఇనుంచి అభివృద్ధి , సంక్షేమాన్ని ప్రజలకు అందజేస్తున్నారని, అలాంటి ముఖ్యమంత్రిని విమర్శించడం తగదన్నారు. సిమెంటురోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేసినంతమాత్రాన అభివృద్ధి కాదని, తాము నాలుగు సంవత్సరాల్లో అనేక రోడ్ల నిర్మాణాలు చేపట్టామని , ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సచివాలయ వ్యవస్థ తో ప్రజల కష్టాలను దూరం చేశారని, సంక్షేమ పథకాలను అందించడం వారి భవిష్యత్తుకు పెట్టుబడి లాంటిదన్నారు. ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ఏర్పాటు ద్వారా సొంత నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, నియోజకవర్గ కేంద్రంలో బస్టాండ్ నిర్మాణంతోపాటు పలు పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌రూంలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఆత్మకూరును పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు తమ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి శాయశక్తులా కృషి చేస్తున్నారన్నారు. జెసిఎస్‌కోఆర్డినేటర్ వల్లభనేని రాజేంద్ర, పిఎసిఎస్ అధ్యక్షుడు వాశిపల్లి లక్ష్మీరెడ్డి, సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు, నాయకులు సానా వేణుగోపాల్‌రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, బొడ్డు గిరినాయుడు, అశోక్ తదతరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర ఆలయ మహా సంప్రోక్షణలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు సిటీ, జూన్8,ప్రభావార్త** జమ్ములో టీటీడీ నిర్మించిన శ్రీ వేంకటేశ్వర ఆలయ మహా సంప్రోక్షణ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ డాక్టర్ వైవి సుబ్బారెడ్డి దంపతులతో కలిసి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎస్‌వి దేవస్థానం ఉత్తరభారతదేశ టిటిడి దేవస్థానం స్థానిక సలహా కమిటీ అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్‌సిన్హ, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రంజిత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణకు ప్రజలంతా సహకరించండి



**నెల్లూరు కార్పొరేషన్,జూన్8,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోరు టు డోర్ చెత్త సేకరణలో తడి,పొడి చెత్తను విడివిడిగా అదించి మెరుగైన పారిశుధ్య నిర్వహణకు ప్రజలంతా బాధ్యతగా సహకరించాలని కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 11,13,14,16 డివిజన్లలో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ గురువారం ఉదయం 6:30గ నగరంలోని కొన్ని ప్రాంతాల్లో పర్యవేక్షించారు. డ్రైను కాలువల్లో క్రమంతప్పకుండా పూడికతీత పనులను చేపట్టాలని, సిల్టు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. విధుల్లోని లిఫ్ట్ పాయింట్లు వద్ద నుంచి చెత్తను సేకరించ వద్దని, కచ్చితంగా డోరుటు డోర్ చెత్త సేకరణ మాత్రమే జరిగేలా పర్యవేక్షించాలని, డివిజను పరిధిలో అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి నోటీసులు జారీ చేయాలని శానిటేషన్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. స్థానిక అపార్ట్మెంట్ వాసులతో కమిషనర్ ప్రత్యేకంగా మాట్లాడుతూ అపార్ట్మెంట్‌లోని అన్ని ఫ్లాట్లు యజమానుల తడి,పొడి చెత్త సేకరణకు విధిగా పెద్ద డస్ట్ బిన్‌లను అపార్ట్మెంట్ వాసులంతా వినియో గించేలా అవగాహన కల్పించి అపార్ట్మెంట్ ప్రాం గణాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్థానిక దూకాణాల నిర్వహకులతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడుతూ వ్యర్థాలు కాలువల్లో వేయరాదని, తడి,పొడి చెత్త సేకరణకు విధిగా డస్ట్ బిన్‌లను తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే షాపు నిర్వహకునికి జరిమానా విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి శానిటేషన్ సూపర్వైజర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణ షాపులపై చర్యలు తీసుకోండి




**నెల్లూరు కార్పొరేషన్,జూన్8,ప్రభాత వార్త** నగరపాలక సంస్థ పరిధిలోని స్థా నిక పాత జిల్లా రోడ్డులోని స్థానిక పాత జిల్లా పరిషత్ కార్యాలయం సమీపం ,బారకాసు రోడ్డులోని తోపుడు బండ్ల ఆక్రమణలను కమిషనర్‌వికాస్ మర్మత్ గురువారం సాయంత్రం పరిశీలించారు. ఫుట్‌పాత్, మరు గుదొడ్లను ఆక్రమిస్తూ ఏర్పాటు చేసిన దుకాణాలతో పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో పాటు ట్రా ఫిక్ సమస్య కూడా ఎక్కువగా ఉన్నట్లు దృష్టికి వచ్చిందని తెలిపారు. సంబంధిత శానిటేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకుని ఆక్ర మణల నుతొల గించాలని కమి షనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వి భాగం అధికారులు, సచి వాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సముద్ర జాలాలను కలుషితం కాకుండా చూసుకోవాలి



**ముత్తుకూరు, జూన్8, ప్రభాతవార్త** సముద్ర జాలలు కలుషితం కాకుండా చూసుకోవాల్సి న బాధ్యత మన అందరిపై ఉందని ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఓఓ సంజయ్ కోత పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ ఓషన్ డే సందర్భంగా ఆదాని కృష్ణపట్నం పోర్టులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర జలాలు నుంచి ఎక్కువ శాతం ఆక్సి జన్ అందుతుందని తెలిపారు. సముద్ర జలాలను కలుషితం కాకుండా చూసుకోవాల్సి న బాధ్యత మన అందరిపై ఉందన్నారు. పోర్టు ఆధ్వర్యంలో 5ఫైబర్ బెట్స్ ద్వారా సముద్ర జలాలలోని చెత్త,చెదారాలను గురువారం తొలగించే కార్యక్రమాన్ని పోర్టు సీఓఓ జెండా ఊపి ప్రారంభించారు. అలాగే కృష్ణపట్నం పోర్టు పరిధిలోని సముద్ర జలాలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాల కలిగి ఉండేలా ఆదాని కృష్ణపట్నం పోర్టు చేస్తుందన్నారు. సముద్ర జలాలు జలాలు పర్యావరణ పరిరక్షణకు పోర్టు కట్టుబడి ఉందన్నారు. అనంతరం సముద్ర జలాలు పర్యావరణ పరిరక్షణకు పోర్టు కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కోస్ట్‌గార్డ్ డిప్యూటీ కామండ్ గిరీష్‌కుమార్, మెరైన్ హెడ్‌కెప్టెన్ పాడియా, అడ్మిన్‌హెడ్ గణేష్‌శర్మ, సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కరన్, విజయ్, మనీష్‌దావే, కంట్రోల్ ఇన్‌చార్జి జూనీద్, గంగాసతీష్, మనోహర్‌బాబు, హర్షవర్ధన్, భానుప్రకాష్, వేణుగోపాల్‌రెడ్డి, సైఫీ, వివిధ విభాగాల హెచ్వోడీలు, ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు రద్దుచేయాలంటూ జనసేన ధర్నా



**నెల్లూరు,జూన్8 ప్రభాతవార్త-విద్య** ప్రస్తుతం రాష్ట్రంలో కరెంటును పట్టుకుంటేనే కాకుండా విద్యుత్ బిల్లులను పట్టుకున్న ప్రజలకు షాక్ కొడుతుందని జనసేన జిలా ్ల అధ్యక్షులు పేర్కొన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణం రద్దుచేయ్యాలని డిమాండ్ చేస్తూ జనసేన జిల్లా కమిటి ఆధ్వర్యంలో గురువారం నగరంలోని స్థానిక ఆత ్మకూరు బస్టాండు సెంటర్‌లో భారీ ధర్నాందోళణలను చేపట్టారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ మాట్లాడుతు గత ఎన్నికల్లో మెసపూరిత వాగ్ధానాలు ఇచ్చి అధికారంలోని వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే ప్రజలనడ్డి విరుస్తున్నాడని తెలిపారు. ఇప్పటికే నిత్యావసరాల ధరలు ఆకాశానంటి సామాన్యుల జీవితం అగమ్యగోచరంగా తయారైతే ఆదుకోవాల్సి న ప్రభుత్వం ఆదుకోగా పోగా విద్యుత్ చార్జీల పేరుతో మరింత భారం మోపిందని దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చిన నాటినుండి అనవసరపు సంక్షేమాన్ని ప్రజలపై రుద్ది ఖజానాను దివాళా తీయించారని ఫలితంగా ఇతర రాష్ట్రాలతో పోల్చితే రాష్ట్రంలో పేదల జీవితం దర్భురంగా తయారైందన్నారు. గతంలో 400 వచ్చే కరెంటు బిల్లు నేడు 1500 వందలు వస్తుందని, ఇదేమని ప్రశి ్నంచిన ప్రజలకు నాణ్యమైన కరెంటుకు చార్జీలు అని అధికరాఉలు సమాధానం చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు.

నిత్యావసర ధరలు అదుపుచేయటంలో, పెట్రోల్,గ్యాస్,డీజిల్, ధరలను అదుపుచేయటంతో నిరుద్యోగులకు ఉపాది అవకాశాలు కల్పించటంలో, కాలీలకు ఉపాధి హామీ చూపించటంలో, పేదలకు ఇందు ్ల ఇవ్వటంలో, ప్రస్తుతం కరెంటు చార్జీలు తగ్గించటంలో ఇలా అన్నీ విషయాల్లో ముఖ్యమంత్రి గోరంగా విఫలం చెందారని ఏద్దేవా చేశారు. జగన్‌కు రాష్ట్రాన్ని పరిపాలంచే అర్హత లేదన్నారు. ఈ ముఖ్యమంత్రికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గునపాఠం చెపేందుకు వేచి ఉన్నారన్నారు. అనంతరం జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు కరెంటు చార్జీల పెంపుతో రవాణా , చార్జీలు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. గడిచిన నాలుగేళ్ల వైకాపా పాలనలో సర్‌చార్జీలు, ట్రూప్ చార్జీలు, ఫ్యూయల్ చార్జీలు, ఇలా అనేక రకాల చార్జీలతో ప్రజలు నరకం చూస్తున్నారన్నారు. విద్యుత్ చార్జీలు పెంచమని ప్రకటించిన ముఖ్యమంత్రి ఇప్పటికి 8సార్లు పెంచి తన అస్థిత్వాన్ని చాటుకున్నారన్నారు. ధరల పెరుగుదల, వివిధ రకాల పన్ను పెంపులు, కరెంటుబాదుడుతో సామాన్యుల జీవితం అగమ్యగోచరంగా ఉందన్నారు. ప్రభుత్వం పెంచిన చార్జీలు తగ్గించుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా తమ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్.ఆలియా, నగర కార్యదర్శి దాసరి మాధురి, నగర డివిజన్ ఇన్‌చార ్జలు దాసరి రమణ, అజయ్, అనుదీప్, ఉదయ్, అజయ్, రేవంత్, కంధర్, అలేక్, కరీం, రమేష్, రేణుక, జీవన్, పృధ్వి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ ఫ్లై రీ సర్వే ప్రారంభించిన కమిషనర్ వికాస్ మర్మత్



**నెల్లూరు కార్పొరేటష్, జూన్8, ప్రభాతవార్త** వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో జరగనున్న రీసర్వే పనులలో అత్యాధునిక రీసర్వే పనులలో అత్యాధునిక డిజిటల్ డ్రోన్ సేవలను వినియోగించుకుని రీసర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు, డ్రోన్ ఏజెన్సీ బృందంతో స్థానిక పోలీసులు పెరేడు మైదానంలో డ్రోన్ ఫ్లై, రీసర్వే ను కమిషనర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేటినుంచి జరగనున్న డ్రోన్ ఫ్లై, భూసేకరణ నగరపాలక సంస్థ పరిధిలో 154చ.కీమి మేరకు రీసర్వే చేయనున్నామని తెలిపారు.

నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి కలిగిన ప్రతిఒక్కరికీ రీసర్వే ఆధారిత శాశ్వత భూహక్కు పత్రాలను అందజేస్తామని, భవిష్యత్తులో ఆస్థి క్రయవిక్రయాలను సులభతరం చేసేందుకు ఆయా పత్రాలు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. అక్టోబర్ నెల వరకు జరగనున్న సమగ్ర భూ హక్కు రీసర్వే కార్యక్రమానికి నగర ప్రజలంతా సహకరించేలా అధికారులు, కార్యదర్శులు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టౌన్ ప్లానింగ్ అధికారులు, సర్వేయర్లు, రీసర్వే తహశీల్దార్, సచివాలయాల వార్డు ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం



**బుచ్చి జూన్ 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ఇస్కపాళెం పంచాయితీలో లో తహసిల్దారు సుధీర్ రెవిన్యూ సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతు జిల్లా కలెక్టర్ ఆదేసానుసారం రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చునని ఆయన తెలిపారు.ఇస్కపాళెం పరిధిలో 3 అర్జీలు వచ్చినట్లు ఆయన చెప్పారు.సాదాబైనమా కేసులు -2,భూమి కొలతలు చూపించమంటు ఒక్క అర్జీ వచ్చినట్లు ఆయన వివరించారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు కోడూరు మదుసూదన్‌రెడ్డి, డిప్యూటి తహసిల్దారు విజయ్‌కుమార్, ఆర్ఐ సుధా, సర్వేయర్ రమేష్‌నాయుడు, విఆర్ఒలు ఇమామ్ ఖాసిం, శ్రీనివాసులురెడ్డి, సెక్రటరీ మల్లికార్జునరెడ్డి గ్రామస్తులు పాల్గోన్నారు.ఇస్కపాళెం- 3,ఇస్క పాళెం-1 సచివాలయాలకు సంబంధించి ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## రెవిన్యూ సదసుల ద్వారా సమస్యలు పరిష్కారం

**సంగం జూన్ 8 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో సచివాలయం వద్ద రెవిన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. తహసిల్దారు లక్ష్మీప్రసన్న ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఇది చాలా మంచి కార్యక్రమం అని దీని ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చునని ఆమె సూచించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అన్నారెడ్డి పాళెం-మక్తాపురం రెండు గ్రామాలకు సంబందించి 6 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు.



రేషన్‌కార్డు కావాలని ఒక అర్జీ, రీప్లేస్ మెంట్ పట్టాదారు పాసుపుస్తకం కావాలని ఒక అర్జీ, పెన్నానది స్మశానానికి వెల్లే దారిలో గ్రావిల్‌రోడ్డు వేయాలని ఒక అర్జీ,మిస్‌మా ్యచ్ రెండు అర్జీలు, పెన్షన్ కావాలని ఒక అర్జీ వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈకార్యక్రమంలో డిప్యూటి తహసిల్దారు తిరిపాల్,ఆర్ఐ రాజనారాయణ, విఆర్ఒ ప్రసాద్, గ్రామ సర్పంచ్ మోడే గుంట శేషమ్మ,సెక్రటరీ ప్రవీణ,సెక్రటరీ అరుణ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## మండల పరిషత్ ఉపాధ్యక్షురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**బిట్రగుంట, జూన్ 8 ప్రభాతవార్త** బోగోలు మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు విశ్వనాధరావుపేట నివాసి అయిన మద్దిబోయిన పద్మ కుటుంబాన్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. మద్దిబోయిన పద్మ భర్త మద్దిబోయిన రమణయ్య(70) విశాంత్రి రైల్వే ఉద్యోగి మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపిటిసి సభ్యులు ఎ.కె.సుందర్‌రాజ్, వైసిపి యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, పార్టీ నేతలు గండూరు శ్రీనివాసులు, ఎస్.కె.సమీవుల్లా, బొందు నిర్మల్‌కుమార్ పాల్గొన్నారు.

## కావలి ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టిన కృష్ణమోహన్‌రావు



**కావలి రూరల్, జూన్ 8 ప్రభాతవార్త** కావలి మండల ప్రజా పరిషత్ అభివృద్ది అధికారిగా ఎ.వి.కృష్ణమో హన్‌రావు గురువారం బాధ్యతలు చేపట్టారు.ఈయన ప్రకాశం జిల్లా పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పనిచేస్తూ పదోన్నతిపై కావలి ఎంపిడివోగా నియమించారు. ఇక్కడ ఎంపిడివోగా పనిచేస్తున్న అమ్మిశెట్టి వెంకట సుబ్బారావును బోగోలు ఎంపిడివోగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడివో కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షే మ పథకాలు అర్హులందరికి అందజేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. కావలి మండలంలో అబి. వృద్ధి, సంక్షేమ పథకాలకు ఎక్కడ ఆటంకం కలిగినా నా దృష్టికి తీసుకొస్తే సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## రైతులు సాగు ఖర్చులు తగ్గించుకోవాలి



**కోవూరు, జూన్ 8 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే రైతులు తాము పెట్టే సాగు ఖర్చులు తగ్గించుకోవాలని , అదే సమయంలో వ్యవసాయ శాఖ సలహాలు , సూచనలు పాటించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరులోని రైతు శ్రీధర్‌రెడ్డి పొలంలో నానో డీపీఏ, నానో యూరియా ప్రయోగాత్మకంగా నాట్లు వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి. విజయ్‌కుమార్ మాట్లాడుతూ రైతులు ఎరువులు, పురుగుమందులను తమ ఇష్టానుసారంగా వాడకుండా వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మోతాదులో వాడాలని సూచించారు. అదేవిధంగా విత్తన శుద్ధిని తప్పక చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇకో మేనేజర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నానో డీపీఏ , నానో యూరియా ధర తక్కువని, దీనిని రైతులు అవగాహన చేసుకోవాలనే ఉద్దేశంతో రైతు పొలంలో ప్రయోగం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఇందిరావతి, రైతులు ఉన్నారు.

## నిరుపేదలకు భోజన ప్యాకెట్లు పంపిణీ

**కావలి రూరల్, జూన్ 8 ప్రభాతవార్త** కావలి పట్టణం నివాసులు కందికట్టు నారాయణ వదిన స్వర్గీయ కందికట్టు స్వర్ణలత జ్ఞాపకార్ధం సంయుక్త సేవా సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో కావలి తుఫాన్‌నగర్‌లోని పేద పిల్లలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మా ట్లాడుతూ నారాయణ వాళ్ల వదిన స్వర్ణలత పేరు మీద పేద పిల్లల ఆకలి తీర్చడం సంతోషంగా వుందని నారాయణకు



ధన్యవాదాలు తెలిపారు. స్వర్ణలత ఆత్మకు శాంతిచేకూరాలని కోరారు.

## విద్యుత్ స్తంభాలకు మరమ్మత్తులు చేయండి

**కలువాయి జూన్ 8 ప్రభాతవార్త** మండలకేంద్రమైన కలువాయిలోని దశాబ్దాల క్రితం వేసిన వీధిలైట్ల కరెంటు స్తంభాలు శిదిలావస్తుకు చేరి ఉన్నాయని వాటి వల్ల ప్రమాదం పొంచి వుందని మండల జనసేన పార్టీ అధ్యక్షులు పెరమ్‌కొండ మనోహార్ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం నందు సంబంధిత అధికారులకు వినతి పత్రా



న్నిఅందజేశారు. తరచు గాలివర్షం వస్తున్న సమయంలో శిధిలావస్తుకు చేరిన విద్యుత్ స్తంబాలు పాదాచారులకు ఏ ఆటంకాలు కలిగిస్తాయోనని ప్రమాదం జరగక ముందే గుర్తించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. అదే విధంగా గ్రామంతోపాటు మండలంలోని పలు ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని వీటిపై చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.నాయకులు పువ్వాడి నరేష్ ,ప్రవల్లిక, శ్రీహరి, సుంకు రామకిషోర్, గణేష్ ,మహభాషా, జగదీష్ పాల్గోన్నారు.

## హోంమంత్రి వనిత రాజీనామా చెయ్యాలి



**నెల్లూరు జూన్ 8, ప్రభాతవార్త-వైద్యం** అంగన్‌వాడీ కార్యకర్త హనుమాయమ్మ 51 ఏళ్ళ దళిత మహిళను అతికిరాతకంగా వైసీపీ కార్యకర్త ట్రాక్టర్ నాగేళ్ళతో తొక్కించి చంపినా, రాష్ట్ర మహిళా హోంమంత్రి అయిన తానేటి.వనిత దీనిపై స్పందించకోవడం దుర్మార్గమని, తక్షణమే వనిత పదవికి రాజీనామా చెయ్యాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పనబాక.భూలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో భూలక్ష్మి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, రవివారిపాలెం గ్రామానికి చెందిన హనుమాయమ్మ వైసీపీ కార్యకర్త చేతిలో అతి దారుణంగా హత్యకు గురైనా ప్రభుత్వం ఏ లాంటి చర్యలు చేపట్టలేదని పనబాక ఆవేదన వ్యక్తంచేశారు. హనుమాయమ్మ భర్త టీడీపీ కార్యకర్త కావడమేనా ఆమె చేసిన తప్పాని, టీడీపీ నాయకులు, కార్యకర్తలైతే వారిని చంపేస్తారాని ప్రశ్నించారు. ఇదేనా రాజ్యాంగం అంటే అని ఆమె ప్రశ్నించారు. హత్య జరిగి రెండురోజులైనా ఇప్పటి వరకు హంతకుడిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం ఏమిటన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళ నుంచి చిన్న ఆడబిడ్డల నుండి ముసలి వాళ్ళ వరకు మాన, ప్రాణాలకు రక్షణ కరువైందని ఆమె మండిపడ్డారు. ఇండిపెండెంట్ రోజు జగన్ నియోజకవర్గంలో అత్యాచారం చేసి హత్య చేసినా ఎందుకు శిక్షించడం లేదని, వైసీపీ కార్యకర్త అని చర్యలు తీసుకోవడం లేదాని ఆమె ప్రశ్నించారు. దళిత హోంమంత్రిగా ఉండి ఇన్ని అరాచకాలు జరుగుతున్నా స్పందించకపోవడం ఏమిటని, ఇలా మౌనంగా ఉండేకంటే వనిత ఇంట్లో కూర్చోవడం మంచిదని పనబాక హితవు పలికారు. చంద్రబాబునాయుడు హత్యలు, అత్యాచారాలు జరుగుతున్న కుటుంబాల వారిని ప్రశ్నిస్తే ఆయనను విమర్శిస్తున్న వైసీపీ మహిళా మంత్రులు ఈ హత్యపై ఎందుకు మౌనం వస్తున్నారని ధ్వజమెత్తారు. కనీసం మహిళా మంత్రులుగా ఏ ఒక్క మహిళ కూడా వీటిని ఎందుకు ఖండించడం లేదన్నారు. దీనికి మహిళలుగా మంత్రివర్గంలో చేతకాని దద్దమ్మలుగా ఉండడం ఎందుకని, మీరు మహిళలా మగాళ్ళా అని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మహిళలే కాకుండా ఏ సామాజికవర్గ మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆమె విమర్శించారు. రాష్ట్రంలో దిశ చట్టం పేరుకి మాత్రమే పరిమితం అయిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నప్పటి నుంచి మహిళలు ఇంట్లో నుండి బయటకు అడుగుపెట్టాలంటే భయభ్రాంతులకు గురి అవుతున్నారన్నారు. ఇంత దారుణమైన పరిస్థితులు దేశంలో ఏరాష్ట్రంలో కూడా లేదని మండిపడ్డారు. హనుమాయమ్మ కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని లేనిపక్షంలో పొరాటాలకు దిగుతామని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కొమారి.విజయ, నగర అధ్యక్షురాలు కప్పిర.రేవతి, మంగమ్మ, ప్రమీలమ్మ, శివజ్యోతి, మల్లికా, వెంకట్‌లక్ష్మి, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన తప్పనిసరి



**నెల్లూరు జూన్ 8, ప్రభాతవార్త-వైద్యం** రోజురోజుకి సమాజంలో పెరుగుతున్న క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.లక్ష్మి పేర్కొన్నారు. గురువారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ క్యాన్సర్ ఆసుపత్రిలో చైర్మన్ పర్వతరెడ్డి.చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాలతో క్యాన్సర్ బారినపడి, ఆ వ్యాధిని జయించి మరలా మామూలుగా జీవిస్తున్న వారితో క్యాన్సర్ సర్వైవర్స్ దినోత్సవ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ క్యాన్సర్ బారినపడినా ఆవ్యాధి నుంచి కోలుకోవచ్చన్నారు. క్యాన్సర్ వచ్చిందని ఎవరు కూడా బయపడాల్సిన పనిలేదని, క్యాన్సర్‌ని వైద్యంతో జయించివచ్చన్నారు. ప్రతి ఐదుగురిలో ఒకరు క్యాన్సర్ బారినపడుతున్నారన్నారు. ప్రస్తుతం క్యాన్సర్‌కు ఎన్నో ఆధునాతన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. క్యాన్సర్ అని తెలిసి భయపడకుండా వెంటనే చికిత్స తీసుకుంటే అతి త్వరగా కోలుకోవచ్చన్నారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకునేందుకు మెరుగైన వైద్యంతోపాటు, కుటుంబసభ్యుల ప్రోత్సాహం, ప్రేమ వారికి అందించాలన్నారు. వైద్యంలో కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒకటి, రెండు స్టేజీల్లో క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేయవచ్చన్నారు. ఈవ్యాధి బారి నపడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు ఏడాదికి ఒకసారి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ గీతాఉషశ్రీ, డాక్టర్ లోకేశ్వరి, మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ తేజేశ్వర్, జనరల్ మేనేజర్, అడ్మిన్ ఎండి.జుబేర్, పేషెంట్ కౌన్సిలర్ కన్యాకుమారి, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## విఆర్‌ఒకి అండగా నిలిచిన ఉన్నతాధికారులకు ధన్యవాదాలు

**బుచ్చి జూన్ 8 ప్రభాతవార్త** గూడూరు డివిజన్‌లోని బాలాయపల్లి మండలం రామాపురం గ్రామ రెవిన్యూ అధికారి మేకల య్యపై దుండుగులు దాడి చేసి ప్రభుత్వ విధులకు ఆటంకం కల్పించిగా వెంటనే గూడూరు సబ్‌డివిజన్ అధికారులు స్పందించిన తీరు అద్భుతమని బుచ్చిరెడ్డి పాళెం విఆర్‌ఒలు వారికి ధన్యవాదాలు



తెలి పారు.ఇకపై ఇటువంటిసంఘటనలు జరగకుండా విఆర్‌ఒలకు భరోసా కల్పిం చాలని వారు కోరారు. విఆర్ఒ రామకృ ష్ణారెడ్డి,విఆర్‌ఒలు నారాయణరెడ్డి,సుష్మ,రమణయ్య, అనం త,భార్గవి,విఆర్‌ఒలు పాల్గోన్నారు.

## వైసిపి నేతల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న 'వారాహి యాత్ర'

**కావలి, జూన్ 8 ప్రభాతవార్త** జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ తలపెట్టిన వారాహి యాత్ర వైసిపి నేతల గుండెల్లో గుబులు పుట్టిస్తుందని, ఈ యాత్రను ఎవరు అడ్డుకోలేరని జనసేన నేతలు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. గురువారం కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో నిర్వహించిన



మీడియా సమావేశంలో వారాహి యాత్ర పోస్టర్లను జనసేన నాయకులు ఆవిష్కరిం చారు. అనంతరం జనసేన పార్టీ కావలి ని యోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య, పట్టణ గౌరవాధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడారు. పవన్‌కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర ఈ నెల 14వ తేది నుంచి ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో ప్రారంభమవుతుందన్నారు. తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ తలపెట్టిన వారాహి యాత్ర ద్విగ్విజయంగా పూర్తి కావాలని కావలి పట్టణ గ్రామదేవత శ్రీ కళుగోళ శాంభవి అమ్మవారి ఆలయంలో పోస్టర్లు వుంచి ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. వారాహి రోడ్ల మీదకు వస్తుందంటే వైసిపి నేతలు ఎందుకు భయపడుతున్నారో చెప్పాలన్నారు. వారాహిని అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో సహా అనేక అడ్డంకులు సృష్టించి రిజిస్ట్రేషన్ ఆపాలని చూశారన్నారు. అయినా వారి వల్ల కాలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు న్యాయం జరగాలంటే పవన్‌కళ్యాణ్ వల్లే సాధ్యమవుతుందన్నారు. ఈ రాష్ట్రంలో అరాచక దోపిడీ పాలన అంతమవాలంటే జనసేన అధికారంలోకి రావాలన్నారు. తన సొంత డబ్బులు వెచ్చించి ఏ పదవి ఆశించకుండా ప్రజల తరపున పోరాడుతున్న నాయకుడు పవన్‌కళ్యాణ్ అన్నారు. రానున్న రోజుల్లో ఈ రాష్ట్రానికి పవన్‌కళ్యాణ్ దశ, దిశ కాబోతున్నాడన్నారు. జనసేన నియోజకవర్గ అధికార ప్రతినిధి రిషికేష్, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్, జనసైనికులు గుడిపల్లి కృష్ణయ్య, చరణ్, మురళి,రామకృష్ణ,లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పాలన పట్ల ప్రజల మక్కువ

కావలి, జూన్ 8 ప్రభాతవార్త ఈసారి కూడా ప్రధాని నరేంద్ర మోడీ పాలనే కావాలంటూ ప్రజలు ఎంతో ఆసక్తిని కనపరుస్తున్నారని బిజెపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవి తెలిపారు. కావలి పట్టణ తుఫాన్‌నగర్‌లోని 17వ వార్డులో తిన్నలూరు పద్మకుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పద్మావతి శ్రీదేవి పాల్గొని మాట్లాడారు. అంత్యోదయ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం దేశంలో మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం కేంద్ర ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా ప్రధాని నరేంద్ర మోడీ అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. మోడీ తొమ్మిదేళ్ల పాలనను ప్రజలు ప్రశంసిస్తున్నారన్నారు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు రాష్ట్రంలో సియం జగన్‌రెడ్డి పంపిణీ చేయలేదని మహిళలు చెప్పారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఆమె అవగాహన కల్పించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మలా కిషోర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న, జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరిల సూచనలతో మోడీజీ పథకాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. మహిళల్లో మంచి స్పందన వుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా నేతలు పాల్గొన్నారు.

## మండలంలో గ్రామసభలు

**అనంతసాగరం,జూన్8ప్రభాతవార్త:** మండలంలో గురువారం నుడి 30వ తేదీ వరకు రెవెప్యే గ్రామ సభలు నిర్వహిస్తామని తహసిల్దార్ టి.ప్రదీప్ గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 8న మినగల్లు, 9న రేవూరు, 13న అమానుచిరువెళ్ళ, 14న ఇనగలూరు, 15న పాతదేవరాయపల్లి, 16న కామిరెడ్డిపాడు, 17న గౌరవరం, 20న మంగుపల్లి, చిలకలమర్రి, 21న బొమ్మవరం, చాపురాళ్ళపల్లి, 22న పడమటికంభంపాడు, 23న సోమశిల, 24న పాతాళపల్లి, ఉప్పలపాడు, 27న అనంతసాగరం, 28న మంచాలపల్లి, 30న వరికుంటపాడు గ్రామాల్లో ఉదయం 10గంటల నుంచి ఆయా సచివాలయాల్లో , పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహిస్తారని ఆయన తెలిపారు. గ్రామసమస్యలుంటే గ్రామ సభలో అధికారుల దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## మోక్షానందన దంతవైద్యశాల నూతన ప్రారంభం



**నెల్లూరు,జూన్8,ప్రభాతవార్త:** సీమాంధ్ర బి.సి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య నగరంలోని ప్రముఖసర్జన్ పిట్టి ప్రసాద్,మాదాల వెంకటేశ్వర్లు టి.వి కోటేశ్వరరావు ఫిజీషియన్ ఎస్ వి నారాయణయాదవ్ వట్టూరు కార్తీక్‌యాదవ్ సంయుక్తంగ గురువారం దంతవైద్యశాలను ప్రారంభిం చారు.ఈసందర్బంగ విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతు నగరంలోని శ్రీనివాస అగ్రహారం రెండవవీధిలోని మోక్షానందన మల్టిస్పెషాలిటి దంతవైద్యశాలలు వైద్యులు డాక్టర్ శ్రీకర్‌యాదవ్,డాక్టర్ సుజితయాదవ్ ఏర్పాటుచేయడం అభినందనీయమని అన్నారు.నగర ప్రజలకు ఈఆసుపత్రులు అందుబాటులో వుండడం హర్షదాయకమన్నారు.దంతవైద్యులు ప్రతినెల ఉచిత దంత మెడికల్‌క్యాంపులు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈకార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శెట్టినబోయిన వెంకటేశ్వ ర్లు,కామ క్షియాదవ్,బి.సినాయకులు వి.లలితారామ్,రెడ్‌క్రాస్ మధు,డి వెంగయ్యయాదవ్,వి ప్రసాద్,పవన్,తదితరులు పాల్గొన్నారు.

## అప్పసముద్రంలో ఉచిత వైద్యశిబిరం



**ఉదయగిరి జూన్ 8 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని అప్పసముద్రం గ్రామంలో గల మాలక్ష్మీమ్మ గుడి వద్ద కాకర్ల సురేష్ నిర్వహిస్తున్న చారిటబుల్ ట్రస్టు ద్వారా సంజీవిని ఆరోగ్య రథం అనేక మంది అనారోగ్యవంతులకు ఉచిత వైద ్యసహాయాన్ని అందించారు.పలువురుతో సమావేశం అయిన కాకర్ల సురేష్ నియోజకవర్గంలోని ప్రజలలో సంజీవిని ఆరోగ్యరథం ఒక నమ్మకాన్ని కల్పిస్తుందని తెలిపారు.రానున్న రోజులలో కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా మరెన్నో సేవ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరుస్తామని ఆయన ఈ సందర్బంగా తెలిపారు. ఎన్నో రోజుల నుండి అనారోగ్య కారణాల వల్ల ఆర్దిక సహాయం లేక బాధపడుతున్న తమలాంటి ఎంతో మందికి ఆర్దిక సహాయం,వైద్యసహాయం అందిస్తున్న కాకర్ల సురేష్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామస్తులు,బారీ ఎత్తున పాల్గోన్నారు.

## 6వ తరగతిలో చేరేందుకు ప్రవేశపరిక్ష 11న

**మర్రిపాడు,జూన్8ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని నందవరం ఆదర్శపాఠశాలలో 6వ తరగతి లో చేరేందుకు ఈనెల 11 ప్రవేశపరిక్ష జరుగుతుందని ప్రిన్స్‌పాల్ పేట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరానికి 6వ తరగతి విద్యార్థులను చేర్చుకునేందుకు 11వ తేదీ ఆదివారం ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తామన్నారు. దరఖాస్తున్న విద్యార్థులు హాల్ టికెట్స్‌న పాఠశాలలో తీసుకోవాలన్నారు. పరిక్షకు హాజరయ్యే విద్యార్థులు 11వ తేదీ ఆదివారం ఉదయం 9గంటలకు పరిక్షా కేంద్రానికి చేరుకోవాలని , పరిక్ష 10నుండి 12గంటల వరకు జరుగుతుందన్నారు.వివరాలకు పాఠశాల ప్రిన్స్‌పాల్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

## బహుళ ప్రయోజనకరంగా వేసవి శిక్షణా శిబిరం

మర్రిపాడు,జూన్8ప్రభాతవార్త: మర్రిపాడులోని శాఖా గ్రంథాలయంలో ఇన్‌చార్జ్ లైబ్రేరియన్ డి.నారాయణరావ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వి ద్యార్థుల వేసవి శిబిరం బహుళప్ర యోజనకరంగా ఉంది. తీవ్రమైన ఎండలు కాస్తున్న ఈ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఎక్కడా ఎండలోకి వెళ్ళకుండా వేసవి శిబిరం ఉపకరిస్తోంది.



ఈ శిబిరంలో విద్యార్థులచే ఆటలు ఆడించడం, పాటలు పాడించడం, కథలు చెప్పించడం , పేపర్ క్రాఫ్ట్ తదితర కార్యక్రమాలు వారికి ఉల్లాసభరితంగా ఉంటుండగా మహాపు రుషుల కథలు, సైన్స్ విజ్ఞానం తదితర అంశాలను విద్యార్థులకు వివరిస్తూ వారికి అన్ని అంశాలపట్ల అటు వినోదంతోపాటు ఇటు విజ్ఞానం కూడా పెంపొందిస్తుండడంతో ఈ శిబిర నిర్వహణ బహుళప్రయోజ నకరంగా ఉందని విద్యార్థుల తల్లి దండ్రులు అభిప్రాయపడుతున్నారు. గురువారం లైబ్రేరియన్ నారా యణ రావ్ విద్యార్థులకు మానసిక ఉల్లాం కల్పించేలా ప్రత్యేక శ్రద్ధతో క్యారమ్స్, స్కిప్పింగ్ , బారాకట్టా, గ్రద్ద, కోడిపిల్ల, లెమన్ అండ్‌స్పూన్ తదితర ఆటలు ఆడించారు. దాంతోపాటు వారికి విజ్ఞానం పెంపొందేలా గణి తంలో సులభసంకలనం, వ్యవకలనం ,గుణకారం , భాగాహారం పద్ధతులను నేర్పించారు. అనంతరం విద్యా ర్థులకు స్వీట్లు, శీతల పానీయాలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## సాటి ప్రాణాల్ని కాపాడేందుకు రక్తదానం చేయాలి

**కావలి, జూన్ 8 ప్రభాతవార్త** సాటి ప్రాణాల్ని కాపాడాలన్న హృదయం వుంటే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని టీం సేవియర్స్ మహిళా విభాగం చైర్మన్ కీర్తి పిలుపునిచ్చారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాల్ని పురస్కరించుకొని టీం సేవియర్స్ ఆధ్వర్యంలో గురువారం కావలి పట్టణంలోని పలు ప్రాంతాల్లో రక్తదానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆరోగ్యంగా వుంటే



రక్తదానం చేయవచ్చునన్నారు. రక్తదానానికి పేదరికం అడ్డుకాదన్నారు.కావలి పట్టణానికి చెందిన ప్రముఖ రక్తదాతలందరూ పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారేనని తెలిపారు. పలువురు యువతీ యువకుల్ని రక్తదాతలుగా పేర్లు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మేఘన, దీపిక, ప్రేక్ష, సుజిత్, ప్రణయ్, మహేష్, రమణ్, తదితరులు పాల్గొన్నారు.

## తడి,పొడి చెత్తపై సమాఖ్య కార్యవర్గ సభ్యులకు అవగాహన



**నెల్లూరు కార్పొరేషన్,జూన్8,ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాల మహిళలందరూ తడి,పొడి చెత్తను వేరువేరుగా చేసి ప్రతి 12గంటలకు ఒకసారి డిస్పోస్ చేయడం వల్ల ఆదాయాన్ని ఎలా సంపాదించవచ్చు అనేఅంశాన్ని జిల్లా సమాఖ్య కార్యవర్గ సభ్యులకి డిపిఓ సుస్మిత అవగాహన కల్పించారు.ప్రతి నెలా జరిగే జిల్లా సమాఖ్య కార్యవర్గ సమావేశం గురువారం రెండవరోజు కావడంతో డి.ఆర్.డి.ఎ కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ అంతేకాకుండా ప్రజలు చెత్తను విచ్చలవిడిగా విధుల్లో వేయడం రోగాల వ్యాపించే ప్రమాదం ఉందని,అలాంటి చర్యలను నిలువరించగలగాలని వివరించారు.గ్రామంలో అవగాహన లేక చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తూ ఉంటారు.ఈ కారణంగా దుర్గంధం వెదజల్లుతూ ఉంటుందని,తద్వారా ఇళ్లలోని పెద్దలు పిల్లలు అనేక రోగాలకి గురిఅవుతారని పేర్కొన్నారు.ప్రధానంగా మహిళలు తడి,పొడి చెత్త వేరు చేసిడిస్పోస్ చేయడం ద్వారా ఆదాయాన్ని ఎలా సమకూర్చుకోవచ్చో జిల్లా సమాఖ్య ఈసీ మెంబర్లు అందరూ 37 మండలాల్లో ప్రచారం చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సారమ్మ,డిపిం ఐబి కామాక్షి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎల్‌డివో



**బిట్రగుంట, జూన్ 8 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని సోమేశ్వరపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం కావలి డిఎల్‌డివో కనకదుర్గాభవాని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో పిల్లలకు అందుతున్న పోషకాహారం, పిల్లల హాజరు తదితర విషయాలపై ఆమె ఆరా తీశారు. అనంతరం జక్కేపల్లిగూడూరులోని సచివాలయంలో ఆధార్ సేవా కేంద్రాన్ని తనిఖీ చేసి ఆధార్ కేంద్రంలో నమోదుపై పలు సూచనలు ఇచ్చారు. రికార్డులు కూడా పరిశీలించారు.

## అంతర్‌జిల్లా వాలీబాల్ పోటీలు ప్రారంభం

**బిట్రగుంట, జూన్ 8 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీలోని అలిచర్లబంగారు పాలెంలో గురువారం అంతర్‌జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్ని కాంగ్రెస్ యువనేస్తం వ్యవస్థాపకులు కాంద్ర సతీష్‌నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య విజ్ఞానాన్ని నేర్పితే క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరు దురలవాట్లకు దూరంగా వుంటూ తప్పనిసరిగా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. 9,10,11 తేదిలలో జరిగే ఈ పోటీలలో నెల్లూరు, ప్రకాశం జిల్లాల తీర ప్రాంత మత్స్యకార గ్రామాల నుంచి 40 టీములు పోటీపడుతున్నట్లు నిర్వాహకులు జగదీష్, తిరుపతిరావు, వసంతకుమార్, ప్రకాష్‌లు తెలిపారు. ఇందులో మొదటి బహుమతి కింద 30 వేలు, రెండవ బహుమతి 20 వేలు, మూడవ బహుమతి 15 వేలు, నాల్గవ బహుమతి 10 వేలు కాంద్ర సతీష్‌నాయుడు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర కార్యదర్శి బాపట్ల వెంకటపతి, పీట్ల ప్రత్యూష్‌కుమార్, స్థానిక కాపులు పాల్గొన్నారు.

## మినీ లారీ బహిరంగ వేలం ఈ నెల 24న



**కోవూరు, జూన్ 8 ప్రభాతవార్త :** కోవూరులో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పరిధిలో గతంలో దాడులు చేసి సీజ్ చేసిన మినీ లారీని ఈ నెల 24న బమిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్. రవికుమార్ తెలిపారు. కోవూరులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగ వేలంలో పాట పాడుకునేవారు దానికి సంబంధించిన దరావత్తు చెల్లించి వాహనాన్ని వేలంపాటలో పాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన వేలంపాట నిర్వహిస్తున్న మినీ లారీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నరహరి, ఎస్సై శ్రీనివాసరావు ఉన్నారు.

## పోలీసుల సేవలు నిరుపమానం



**కోవూరు, జూన్ 8 ప్రభాతవార్త :** కరోనా సమయంలో పోలీసులు చేసిన సేవలు కొనియాడదగినవని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యుడు డి. నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో గురువారం ఈ స్టేషన్‌లో పనిచేస్తూ జిల్లాలోని వివిధ స్టేషన్లకు బదిలీ అయిన ఏఎస్సై, హెడ్‌కానిస్టేబుల్స్, పోలీసులను శాలువా , పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని, అయితే వారు పనిచేసే కార్యాలయంలో ప్రజలకు ఏ మేర సేవలు చేశారో ఒకసారి మననం చేసుకోవాలన్నారు. బదిలీ అయి వెళ్లిన పోలీసు ఉద్యోగులు అక్కడ కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కోవూరు ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతల విషయంలో పోలీసులు చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు. ప్రస్తుతం కోవూరు స్టేషన్‌లో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ప్రతి ఒక్కరూ ఇక్కడ మంచి పేరు తెచ్చుకున్నారని, బదిలీ అయి వెళ్లిన చోట కూడా మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వరరావు ప్రసంగించారు. ఈ స్టేషన్ నుంచి బదిలీపై వెళ్లిన ఏఎస్సై సత్యనారాయణ, హెడ్‌కానిస్టేబుల్స్ ఇస్మాయిల్, శ్రీనివాసులురెడ్డి, శంకర్, రమేష్, సామ్యేల్,సులేమాన్, కానిస్టేబుల్‌అంజిబాబులను ఘనంగా సత్కరించారు.

## పోలీసులను అభినందించిన ట్రైనీ కలెక్టర్



**కోవూరు, జూన్ 8 ప్రభాతవార్త :** కోవూరు సర్కిల్ కార్యాలయం నుంచి జిల్లాలోని వేరే స్టేషన్‌కు బదిలీ అయి వెళ్లిన పోలీసులను. హెడ్‌కానిస్టేబుల్‌ను , ఏఎస్సైను.. ట్రైనీ కలెక్టర్ విధ్యాధరి ప్రత్యేకంగా ప్రశం సించారు. ఈ సందర్భంగా ఆమె గురువారం కోవూరు సర్కిల్ కార్యాలయంలో పోలీస్ శాఖకు సంబంధించిన పలు విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి.. కోవూరు సీఐ రామకృష్ణారెడ్డిని అడిగి పలు విషయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి. వెంకటేశ్వరరావు, మహిళా ఎస్సై రమ్య, తదితరులు ఉన్నారు.

## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న గిరిధర్‌రెడ్డి



**నెల్లూరు జూన్ 8, ప్రభాతవార్త–వైద్యం** నెల్లూరు రూరల్ పరిధిలోని మాదరాజుగూడూరు పంచాయతీలోని పల్లిపాలెం గ్రామంలో శ్రీపోలేరమ్మ కనకదుర్గమ్మ, పోతురాజు స్వామివార్ల నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి.గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిధర్‌రెడ్డికి అక్కడ మేళతాళాలు, వేధ మంత్రోచ్ఛరణ, పూర్ణకుంభంతో అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం గిరిధర్‌రెడ్డి నూతన విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆగ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ ట్యూమర్‌కి అపోలో ఆధునిక వైద్యం




**నెల్లూరు జూన్ 8, ప్రభాతవార్త–వైద్యం** మెదడులో ఏర్పడే వ్రణాలకు అపోలో అత్యంత ఆధునిక వైద్య పరికరాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు అపోలో ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ వికే.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని చిల్డ్రన్స్‌పార్కు సమీపంలో ఆ ఆసుపత్రిలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదడులో పెరిగే కణితులను ప్రైమరీ బ్రెయిన్‌ట్యూమర్స్ అంటారన్నారు. మెదడుకి వ్యాపించే కణితులు భిన్నంగా ఉంటాయని, వీటిని సెకండరీ బ్రెయిన్ ట్యూమర్స్ అంటారన్నారు. చిన్న పరిమాణం నుండి పెద్ద పరిమాణంలో ఉంటాయని, కొన్ని వ్రణాలు చిన్నవిగా ఉన్నప్పుడు కనిపిస్తాయని, వీటిని వెంటనే గుర్తించవచ్చని వెల్లడించారు. ఇతర కణితలు గమనించక ముందే పెరుగుతాయన్నారు. మెదడు కణితలు తక్కువగా చురుగ్గా ఉంటే వెంటనే లక్షణాలను చూపించకపోవచ్చన్నారు. లక్షణాలను గమనించకముందే కణితి పరిమాణం పెద్దదిగా మారొచ్చన్నారు. వీటిని రెండు ప్రధాన సమూహాలుగా విభజించవచ్చని వివరించారు. పక్షవాతం, నీరసం, తలనొప్పి, మూర్ఛ, చూపు, వినికిడి, వాంతులు, వికారం, జ్ఞాపకశక్తి తగ్గడంలాంటి సమస్యలు వీటి లక్షణాలుగా గుర్తించవచ్చని తెలిపారు. మెదడులో వ్రణం ఉందని అనుమానం వస్తే వెంటనే వైద్యుడి కలవడం వల్ల ప్రాణాపాయం నుండి బయట పడవచ్చన్నారు. న్యూరోలాజికల్ టెస్ట్, హెడ్ సిటీ స్కాన్, మెదడు ఎంఆర్ఐ, మెదడు పీఈటీ స్కాన్, బయాప్సీ పరీక్షలతో ఈ వ్యాధిని గుర్తించవచ్చన్నారు. కణితల ద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశం లేదన్నారు. గతంలో సరైన పరికరాలు లేకపోవడంతో వ్రణాలను గుర్తించలేకపోయేవారని, దాంతో ఎంతోమంది మరణించేవారన్నారు. ఇప్పుడు కణితలను గుర్తించే వైద్య పరికరం అపోలో అందుబాటులో ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో డాక్టర్లు యశ్వంత్‌సందీప్, ఉబేద్‌హుస్సేన్‌లు పాల్గొన్నారు.

## గంగమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి



**నెల్లూరు జూన్ 8, ప్రభాతవార్త–వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని పడారుపల్లిలో గంగమ్మ దేవస్థానంలో నూతన విగ్రహ కుంభాభిషేక మహోత్సవం జరుగుతున్న విషయం విధితమే. ఈ మేరకు గురువారం రూరల్ నియోజకవర్గ శాసనసభ్యుడు కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి దంపతులు, గిరిధర్‌రెడ్డిలు గంగమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి మేళతాళాల మధ్య అర్చకలు పూర్ణకుంభం, వేదమంత్రోచ్ఛరణలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను అమ్మవారికి కోటంరెడ్డి దంపతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ ట్యూమర్‌పై అవగాహన తప్పనిసరి




**నెల్లూరు జూన్ 8, ప్రభాతవార్త–వైద్యం** మెదడులో ఏర్పడే కణితలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగుండాలని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి న్యూరాలజిస్ట్ డాక్టర్ దీక్షాంతినారాయణ్ పేర్కొన్నారు. ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం సందర్భంగా మెడికవర్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా దీక్షాంతి నారాయణ్ మాట్లాడుతూ అసాధారణంగా పెరిగే కణజాలం ఓ గడ్డ ఆకృతి దాలుస్తుందన్నారు. ఆ గడ్డలే మెదడులో పెరిగితే వాటిని మెదడులో గడ్డలంటారన్నారు. ట్యూమర్స్ ఎందుకొస్తాయని, ఇవి రాకుండా ఉండేందుకు ఏం చేయాలి అనే విషయాలపై అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది జూన్ 8ని ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ డేగా నిర్వహిస్తారన్నారు. ఒ వ్యక్తి మెదడులోని వ్రణం రకం, పరిమాణం, స్థానం, పెరుగుదల రేటు ప్రకారం మారుతూంటాయని ఆమె తెలిపారు. వీటి లక్షణాలను గుర్తించడం కష్టమని, దేహంలో ఎక్కడ వచ్చినా అంత పెద్దగా సమస్య ఉండకపోవచ్చన్నారు. కానీ మెదడు నిర్వహించే కీలకమైన విధుల రీత్యా అక్కడ గడ్డలు వస్తే ప్రమాదకరం ప్రాణానికే ముప్పు వాటిల్లవచ్చన్నారు. అది క్యాన్సర్ గడ్డ కాకపోయినప్పటికీ ఏదైనా అవయవాన్ని నియంత్రించే భాగాన్ని అది నొక్కిస్తే మన శరీరంలోని ఆభాగం విధుల నిర్వహణలో తేడాలు రావచ్చని వెల్లడించారు. మెదడులో గడ్డ ఏర్పడడంతో మెదడు కదలికలు మందగించడం, అది చచ్చుబడిపోయినట్లుగా కావడం, పూర్తిగా పనిచేయకుండానే పోవడం జరుగుతుందని వివరించారు. ఈ వ్యాధిని లక్షణాలు తలనొప్పి, తలలో ఒత్తిడి, ఉదయం సమయంలో తీవ్రమైన తలనొప్పి, పడుకున్నప్పుడు ఎక్కువడా ఉండడం, వికారం, వాంతులు ఏవైనా రెండుగా కనిపించడం ప్రధాన లక్షణాలన్నారు. బ్రెయిన్ ట్యూమర్ రాకుండా ఏడాదికి ఒకసారైనా పరీక్షలు చేయించుకుంటే మంచిదన్నారు. బ్రెయిన్ ట్యూమర్‌ని గుర్తించాక రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యం ఉంటుందన్నారు. ఎటువంటి ప్రమాదకర పరిస్థితిలో ఉన్నా రోగికి మెడికవర్‌లో నాణ్యమైన వైద్యం 24గంటలు అందుబాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో ఆ వైద్యశాల న్యూరో సర్జన్ డాక్టర్ దినేష్, డాక్టర్ వైష్ణవి, డాక్టర్ ధీరజ్, ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ కృష్ణచైతన్య, ఇంటెన్సివ్ కేర్ డాక్టర్ రాజేష్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్‌రెడ్డి, సెంటర్ హెడ్ గణేష్‌నాగిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన డిఎల్‌డిఒ



**బుచ్చి జూన్ 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం సచివాలయాన్ని నెల్లూరు డిఎల్‌డిఒ వసుమతి ,ఎంపిడిఒ పెంచలశ్యామ్‌తో కలిసి ఆఖస్మికంగా తనిఖి చేశారు. సచివాలయ సిబ్బందిని పలువిషయాలు ప్రశ్నించారు.హాజరుపట్టిక పరిశీలించారు.వారికి పలు సూచనలు ఇచ్చారు.అనంతరం నాల్గోవ సచివాలయం పరిధిలోని అంగన్ వాడీ సెంటర్‌ను పరిశీలించారు. పిల్లల బరువు,గ్రోత్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్, 0 నుండి 6 సంవత్సరాల పిల్లల భర్తసర్టిఫికేట్‌ల గురించి,ప్రజలకు సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలు గురించి ఆమె సమావేశంలో చర్చించారు.అలాగే హౌసింగ్ పురోగతి గురించి అడిగి తెలుసుకు న్నారు.ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## సోమశిల జలాశయంలో గుర్తుతెలియని మృతదేహం



**అనంతసాగరం,జూన్8ప్రభాతవార్త:** మండ లం లోని సోమశిల జలాశయంలో గుర్తుతెలియని మృతదేహం బుధవారం రాత్రి లభించిందని సోమశిల ఎస్ఐ భోజ్యా నాయక్ గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ సుమారు 45సంవతసరాల వయసు కలిగి అరబట్టతల , నలుపుతెలుపు రంగుగల గడ్డం, ఉందని ఆయన తెలిపారు. పుటు ఉటమచ్చలు గుర్తుపట్టడానికి వీలు లేకుండా ఉందని తెలి పారు. మృతదేహం కడప ,బద్వేల్ ,గోపవరం పరిసర ప్రాంతవాసి అయి ఉండవచ్చని ఆయన తెలిపారు. మృతదేహంకు సంబంధించిన వారు సోమశిల పోలీస్‌స్టేషన్‌లో 9440700013 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ఇరిగేషన్ డిఇగా రమణారావ్



**వింజమూరు,జూన్8ప్రభాతవార్త:** నీటిపారుదల శాఖ వింజమూరు సబ్‌డివిజన్ డిప్యూటీ ఇంజనీర్‌గా టి.రమణారావ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వింజమూరు సబ్‌డివిజన్ పరిధిలోని వింజమూరు, దుత్తలూరు, వరి కుంటపాడు, కొండాపురం మండలాలున్నాయని ఈ మండలాల పరిధిలో 107చెరువులు ఉన్నాయన్నారు. వాటి పరిధిలో 19650ఎకరాల భూమి సాగవుతుందన్నారు. వింజమూరు మండలంలో 32చెరు వులు, 5,129ఎకరాలు, వరికుంటపాడు 31చెరువు, 3545ఎకరాలు, దుత్తలూరు 35చెరువులు, 3475ఎకరాలు , కొండాపురం 49 చెరువులు , 7319ఎకరాలు సాగవుతుందన్నారు. సబ్‌డివిజన్ పరిధిలో వర్షాధారంతోనే రైతులు వ్యవసాయం చేస్తున్నారన్నారు. కావున చెరువులు, కాలువల ద్వారా 2వేల ఎకరాలు మాత్రమే సాగవుతుందని , భవి ష్యత్తులో వింజమూరు సబ్‌డివిజన్ పరిధిలో చివరి ఆయకట్టువరకు నీరందిస్తామన్నారు. రైతులకు ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఎఇ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## గంగాభవాని ఆలయ నిర్మాణానికి భూమిపూజ



**వింజమూరు,జూన్8ప్రభాతవార్త:** వింజమూరు మండలం రావిపాడులో శ్రీ గంగాభవాని అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. గ్రామానికి చెందిన కొండపల్లి వంశస్తులు తమ ఆరాధ్యదైవమైన గంగాభవాని ఆలయ నిర్మాణానికి సుమారు 25లక్షల రూపాయల నిధులు సమకూర్చారు. ఆలయ నిర్మాణానికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కొండపల్లి వంశస్తులు మాట్లాడుతూ తమ ఇంటి ఇలవేల్పు అయిన గంగాభవాని అమ్మవారి ఆలయం అనుకున్న సమయంలోనే పూర్తిచేసి అంగరంగ వైభవంగా ఆలయ ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.వైసిపి నాయకులు కొండపల్లి రమేష్ ,సర్పంచ్ కొండపల్లి లక్షమ్మ, మాలకొండయ్య , వెంకటేశ్వర్లు , సురేష్, కొండపల్లి ఆడపడుచులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ బకాయిలు చెల్లించాలని కార్పొరేషన్ ఎదుటధర్నా



**నెల్లూరు కార్పొరేషన్, జూన్8,ప్రభాతవార్త** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) నెల్లూరు రూరల్ కమిటి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు రెండు నెలల హెల్త్ అలవెన్స్ బకాయిలు చెల్లించాలని,చనిపోయిన కార్మికులకు మట్టి ఖర్చులు,ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తూ దర్గా నుండి ర్యాలీగా వెళ్లి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య,సీఐటియు నెల్లూరు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల యొక్క సమస్యలు పరిష్కారం చేయాలని గత కొన్ని రోజులుగా అధికారులు దృష్టికి తీసుకువెళ్తున్న ఏ ఒక్క సమస్య పరిష్కారం కావడం లేదని ఆరోపించారు.గత రెండు నెలలుగా అలవెన్స్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని అంతే కాకుండా సబ్బులు,మాస్కులు,గ్లౌజులు, యూనిఫామ్ ఇవ్వాలని అడుగుతున్నా వాటి గురించి పట్టించుకోవడం లేదన్నారు.విధి నిర్వహణలో ఉండి చనిపోయిన కార్మికులకు కనీసం మట్టి ఖర్చులు, ఎక్స్‌గ్రేషియా కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు.నాలుగు మాస్టర్లు విధానాన్ని రద్దు చేస్తామని ఇంతవరకు దాని ఊసే లేదని తెలిపారు.సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందాలు అమలు కాలేదని, వారసులుగా పనిచేస్తున్న వారికి 11నెలల జీతాలు బకాయిలు ఉన్నాయని,ఈ సమస్యలపై వెంటనే పరిష్కారం చేయాలని అడుగుతున్న వెంటనే పరిష్కారం చేయాలని అడుగుతున్న కమిషనర్లు మారుతున్నారు తప్ప,మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని చెప్పారు.సమాన పనికి సమాన వేతనం ఇస్తామని ఇచ్చిన హామీని వైసిపి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని,లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలియజేశారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం అందజేశారు.శుక్రవారం సాయంత్రం 5గంటలకు మీటింగ్ ఏర్పాటు చేసి స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నెల్లూరు రూరల్ అధ్యక్షు,కార్యదర్శులు సుజాతమ్మ,దేశమూర్తి,సిఐటియు నాయకులు బత్తల కిష్ణయ్య,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బారాషహీద్ దర్గాలో పారిశుధ్య పనులు చేపట్టలని మేయర్‌ను కోరిన మతపెద్దలు



**నెల్లూరు కార్పొరేషన్,జూన్8,ప్రభాతవార్త** ముస్లిం సమాజానికి అత్యంత ప్రాధాన్యమైన బారాషహీద్ దర్గా,స్వర్ణాల చెరువు వద్ద పారిశుధ్యం అధ్వానంగా ఉందని ఈ నెలలో బక్రీద్ పండుగ ఉన్న సందర్భంగా స్వర్ణాల చెరువును సందర్శించి పారిశుధ్య పనలను,స్వర్ణాల చెరువులో ఉన్నటువంటి గుర్రపు డెక్కను తొలగింపు పనులు చేయాలని మతపెద్దలు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్‌ని కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో గురువారం కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బారాషహీద్ దర్గాపై నెల్లూరు రూ రల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి పనులు నిర్వహించడం జరిగిందన్నా రు.మతపెద్దలు కోరినట్లుగా స్వర్ణాల చెరువులో గుర్రపు డెక్కను తీయించడం,దర్గా పరిసర ప్రాంతాల్లో పలు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్వహిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ముస్లిం మతపెద్దలు దర్గా కమిటీ నాయకులు,పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాబిషేకం



**నెల్లూరు,జూన్8 ప్రభాతవార్త–విద్య** కాంట్రాక్ట్‌లెచ్చరర్స్ క్రమబద్ధీకరణను హర్షిస్తూ గురువారం నగరంలోని స్థానిక కేఏసీ జూనియర్ కళాశాలలో జిల్లా ప్రభుత్వ కాంట్రాక్టు లెచ్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా సిపిఎస్ రద్దు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి సహాసోపేతమైన నిర్ణయాలను అమలు చేసి అనేక మంది జీవితాల్లో ముఖ్యమంత్రి సంతోషాలు నింపారన్నారు. క్రమబద్ధీకరణతో సుమారు 10వేలమందికి పైగా కాంట్రాక్ లెక్చరర్స్ లబ్ధి పొందనున్నారన్నారు. మిగిలిన వారికి కూడా దశలవారీగా క్రమబద్ధీకరించేందుకు అన్నీ చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం తీసుకురాని విధంగా ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారంటీ పెన్షన్ స్కీమ్ తీసుకువచ్చి ఉద్యోగి పదవి విరమణ చెందిన తరువాత వారి జీవితానికి భరోసా కల్పించారని కొనియాడారు. అలాగే ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులు మంచి మార్కులతో ఉతీర్ణత సాధించి అభివృద్ధి చెందేలా చేయ్యాలని కోరారు. అనంతరం ఆయన అసోసియేషన్ సభ్యులతో కలిసి భారీ కేక్‌ను కట్‌చేసి వారి సంతోషాన్ని చాటుకున్నారు. ఇంటర్‌బోర్డు ప్రాంతీయపర్యవేక్షణ అధికారి టి.వరప్రసాద్‌రావు, అసోసియేషన్ నిర్వాహకులు సునీల్ శర్మ, ప్రిన్సిపాల్ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.